నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

గురువారం | జనవరి 23. 2025 | www.navatelangana.com

నవతెలంగాణ కాలెండర్‌ను ఆవిష్కరణ

– డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి

నవతెలంగాణ–నవాబ్‌పేట



. పత్రికా రంగంలో నవతెలంగాణ ధిన పత్రికకు ప్రత్యేక ఆదరణ పొంది ందని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బాలాజీ మార్కెట్ యార్డులో నవతెలంగాణ పత్రిక నూతన సంవత్సర కాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపత్రికలు ముఖ్య పాత్ర పోషించి ,ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంలా నిరంతరం పనిచేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం వాసు యాదవ్ నీల్య నాయక్ కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు యువత అధ్యక్షుడు నీలకంఠం ,రాజశేఖర్ అంబదాస్ నాయక్ రాము సేవ్యా నాయక్ సంతోష్ శేఖర్ బంక వెంకటయ్య బంక ఆంజనేయులు, చిర్ప సత్యం శ్రీనివాస్ యాదవ్, శివ కుమార్ ,నర్సింలు, తిరుపతయ్య, సురేష్ గౌడ్, జర్నలిస్టులు కృష్ణయ్య, శేఖర్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో సంక్షేమంపై జాతర

- పథకాల కోసం వెల్లువెత్తుతున్న దరఖాస్తులు
- నాయకుల ప్రకటనలతో లబ్ధిదారుల్లో ఆందోళన
- పారదర్శకంగా పథకాల అమలు కోసమే గ్రామసభలు
- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్

నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లాలో 468 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో 461 వనపర్తి జిల్లాలో 255,నారాయణపేట జిల్లాలో 280 ,గద్వాల జిల్లాలో 255 గ్రామపంచాయతీలున్నాయి. మరో మూడు వేలకు పైగా ఆవాసాలు ఉన్నాయి. 19 మున్సిపాలిటీల పరిధిలో 40 వేలకు పైగా జనాభా ఉంది. అధికారిక లెక్కల ప్రకారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు లక్షలకు పైగా ఆవాసాలు లేని వారున్నారు. 1,50,000 కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు. లక్ష 75 వేల కుటుంబాలకు ఏడాదికి 12,000 అందాల్సి ఉంది. ఇలాంటి సంక్షేమ పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే గ్రామ సభలకు వచ్చి తమ దరఖాస్తులను అందజేస్తున్నారు.

పేదలకు అన్యాయం జరగ వద్దు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం కోసం ఇచ్చే పథకాల పంపిణీ విషయంలో పేదలకు అన్యాయం జరగకూడదని పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని పలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంపిక చేసిన లిస్టులలో ఉన్న పేర్లకే అవకాశారిస్తారని ప్రచారం జరుగుతుంది. రాజకీయ పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరిగితే పారదర్శకంగా ఉంటుంది. కాంగ్రెస్ నాయకుల అదృష్టమేరకే లబ్ధిదారుల ఎంపిక



జరిగితే నిజమైన అర్హులకు పథకాలు అంది అవకాశాలు లేవని పలు పార్టీలు ప్రజాసఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు గ్రామసభలకు కందోపతండాలుగా హాజరవుతున్నారు. ముఖ్యంగా అధికారులు గ్రామాలకు వచ్చి గ్రామ సభలను ఏర్పాటు చేయడంతో లబ్ధిదారుల్లో ఒకవైపు ఆందోళన మరోవైపు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభల నిర్వహణలో లబ్ధిదారుల ఎంపిక జరగదని కేవలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల అభిప్రాయాల మేరకు లబ్ధిరుల ఎంపిక ఉంటుందని ఎమ్మెల్యేలు ప్రకటించడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే రెండు పర్యాయాలు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోగా నిజమైన లబ్ధిదారులకు పథకాలనుతాయో లేదోనని ముచ్చెమటలు పడుతున్నాయి. ఎమ్మెల్యేలు జిల్లాల కలెక్టర్లు ఇతర అధికారుల నిర్ణిత సమయానికి వచ్చి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పడంతో ఉదయం నుంచి అధికారుల కోసం లబ్ధిదారులు ఎదురు చూశారు. హైదరాబాద్ ముంబై ఇతర ప్రాంతాలకు వలస బోయిన పేదలు తంతాలు పడుతూ సొంత గ్రామాలకు చేరుకున్నారు.

నిజమైన పేదలకే సంక్షేమ పథకాలు అందుతాయి

నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయి. కాంగ్రెస్ పాలనలో రాజకీయాలకు అతీతంగా పథకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా గ్రామసభలు నిర్వహించి పంపిన నివేదికలను పరిశీలించిన తర్వాత కలెక్టర్లు నిర్ణయం తీసుకుంటారు. బయట జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని లబ్ధిదారులు ఏమాత్రం నమ్మకూడదు.

కూచుకుల్ల రాజేష్ రెడ్డి ,ఎమ్మెల్యే ,నాగర్ కర్నూల్

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వార్డు నెంబర్ 20 బ్రైట్ స్కూల్ దగ్గర, మర్లు ప్రాంతంలో జరుగుతున్న ప్రజాపాలన వార్డు సభ ను స్వయంగా ఆయన పరిశీలించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను స్వీక రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలకు ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడానికి పట్టణాల్లో వార్డు సభలు, గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేశామ న్నారు. అర్హులైన లబ్ధిదారులకి అన్ని పథకాలు అందించడమే మా ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కేవలం మన మహబూబ్ నగర్ నియోజకవర్గంలో 1500 డబుల్ బెడ్రూం ఇండ్లు మాత్రమే వచ్చాయని, కానీ ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, నాలుగు యేండ్ల లో 18000 ఇందిరమ్మ ఇండ్లు మన మహబూబ్ నగర్ నియోజకవర్గానికి వస్తాయని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ అనంత రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అర్షద్ అలి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు కిషన్ నాయక్, వాజిద్, శివ శంకర్ , కౌన్సిలర్లు , మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ ఘన్సీరాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా ప్రజలకు మేలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఎలాంటి పైరవీలు లేకుండా గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక పేద ప్రజలకు మేలు జరుగుతుందని మార్కెట్ కమిటీ జిల్లా చైర్మన్ బెక్కరి అనిత మధుసూధన్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామ సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న అమలు చేయనున్న ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు రైతు భరోసా కోసం గ్రామ సభ ల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా, గ్రామ సభలో పాల్గొని, అధికారులు గ్రామసభలునిర్వహిస్తున్న తీరును స్వయంగా అనిత రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య , సీనియర్ నాయకులు షబ్బీర్ అహ్మద్ , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

పథకం రాలేదని నిరుత్సాహ పడవద్దు: కాంగ్రెస్



నవతెలంగాణ– బాలానగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడికుంట శంకర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీ ఓ విజయ కుమారి అధ్యక్షతన జరిగింది. బుధవారం బాలానగర్ మం డల పరిధిలోని ఉడితేల గ్రామంలో గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆరు పథకాలను ఒక్కొక్కటి నెరవేరుస్తుందని ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్ పాస్. 500 కే గ్యాస్ సిలిండర్. పెన్షన్లు తగిత వస్తువులను ప్రభుత్వం ప్రజలకు అందజేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ ప్రదీప్ గౌడ్. తమ్మలి నారాయణ. డైరెక్టర్ యాదయ్య. కృష్ణయ్య యాదవ్,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు: ఎమ్మెల్యే



జడ్చర్ల :రాష్ట్రంలోని పేదలు ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరైయింది కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనేనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెప్పారు. టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు పేదలకు ఎప్పుడూ మేలు చేయలేదని ఒక్క ఇల్లు, రేషన్ కార్డులను కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. జడ్చర్ల ప్రాంత అభివృద్ధికి ముడా నుంచి రావాల్సిన రూ.30 కోట్లు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కమీషన్ల కక్కుర్తి కారణంగా ఇతర ప్రాంతాలకు మళ్లించారని ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 2004 నుంచి 2014 వరకూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వచ్చాయని చెప్పారు. అయితే 2014 నుంచి పదేళ్ల పాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఒక్క ఇల్లుగానీ, కొత్త రేషన్ కార్డుగానీ రాలేదని విమర్శించారు. ప్రస్తుతం తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలోనే ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తున్నారని తెలిపారు.నిబంధనల ప్రకారంగా ఈ మొత్తం నిధులను జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాల్సి ఉండగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కమీషన్ల కక్కుర్తి కారణంగా ఆ 30 కోట్ల రుపాయలలో ఒక్క రుపాయి కూడా జడ్చర్లకు రాకపోగా, ఆ నిధులన్నింటినీ మహబూబ్ నగర్ పట్టణానికి మళ్లించారని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అప్పట్లో ఉన్న మంత్రి ముడా నిధుల వినియోగంలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ముడా నిధులతో చెట్లు పెట్టడానికి రూ.6 కోట్లు, చెట్లు కొట్టేయడానికి రూ. కోటిన్నర ఖర్చు చేసినట్లు బిల్లులు సృష్టించారని అనిరుధ్ రెడ్డి ఉదహరించారు. రుణమాఫీ జరిగిన 99 శాతం మంది రైతులు మౌనంగా ఉండగా, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని ఒక్క శాతం మంది రైతులు విమర్శలు చేయడం జరుగుతోందని అభిప్రాయపడ్డారు.బాలానగర్ మండలంలోని కేతిరెడ్డిపల్లి, చింతకుంట తాండా, జడ్చర్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలి

నవతెలంగాణ– జడ్చర్ల

3 వ వార్డులో వార్డు సభ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని సదుద్దేశంతో నేడు నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ 3వ వార్డులో కౌన్సిలర్ దేశవాళీ సతీష్ కుమార్, అశోక్‌యాదవ్, బొక్కరాఘవేందర్, అశోక్ రెడ్డి ,అనంతకిషన్ సభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి,, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

జడ్చర్ల: 24వ వార్డులో జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వార్డులో కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు.

అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు లు,పెన్షన్ లు మంజూరు చేస్తాం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, అర్హత ఉన్న ప్రతి పేద వానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.బుధవారం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం కొత్త కొప్పెట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఇందిరమ్మ పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు.గతంలో మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారం లోకి రాగానే వాగ్దానాలు నెరవేరుస్తూ పోతున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అర్.టి.సి.బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,500 రూ లకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ,గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ



సభల ద్వారా ప్రజలతోమమేకమై ప్రజల సమస్యలు,గ్రామ సమస్యలు తెలుసుకుని, ప్రజలతో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. పార్టీల కతీతంగా అన్ని వర్గాలకు అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్ లు అంద చేస్తామని అన్నారు.గత 5 సంవత్సరాలుగా పెన్షన్ లు,10 సంవత్సరం ల నుండి ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.ప్రభుత్వం అర్హత ఉన్న నిరు పేదలకు ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి త్వరలో భూమి పూజ చేస్తామని అన్నారు. ఉపాధి హామీ లో 2023-24 సంవత్సరం లో 20 దినాలు పనిచేసిన జాబ్ కార్డ్ కలిగిన భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరం కు 12 వేల రూ.లు అంద చేస్తామని అన్నారు.ప్రజా పాలనలో దరఖాస్తు సమర్పించని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు గతం లో ఇచ్చిన దరఖాస్తులు, కొత్తగా వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హత కలిగిన అందరికీ మంజూరు చేస్తామని అన్నారు. తొలుత గ్రామ సభకు హాజరైన దరఖాస్తుదారులతో మంత్రి మాట్లాడి వారు ఏ పథకాలకు అవసరం ఉంది ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు అడిగి తెలుసుకున్నారు. పలువురు దరఖాస్తు దారులు ఇండ్ల కోసం,వితంతు,వృద్ధాప్య పెన్షన్ లు, రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేశామని,కొందరు కొత్తగా దరఖాస్తు చేసుకుంటున్నామని సభ లో తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు నాలుగు కొత్త పథకాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. టి.అర్.ఎస్.ప్రభుత్వం 10 సంవత్సరం లలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. మంత్రి వెంట స్థానిక శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి , స్థానిక సంస్థల కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్‌డిఓ నవీన్,నియోజక వర్గ ప్రత్యేక అధికారి డిఎఫ్ఓ సత్య నారాయణ, మండల ప్రత్యేక అధికారి వేణు గోపాల్,డిఅర్‌డిఓ నర్సింహులు, గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్, మండల,గ్రామ అధికారులు పాల్గొన్నారు.

'ధూప, దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

నవ తెలంగాణ– మహబూబ్‌నగర్



ఆరకొర వేతనాలతో, జీవనం గడుపుతున్న ధూప, దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ధూ, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవశర్మ అన్నారు. జిల్లా కేంద్రం జెడ్పీ సమీపంలోని ద్వారకామాయి బాబా మందిరంలోగల లయన్స్ హాల్ లో బుధవారం జిల్లా ధూప, దీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో 16 ఏళ్ల క్రితం ధూప, దీప నైవేద్య పథకం వచ్చిందన్నారు. అప్పుడు దేవాలయ నైవేద్యాల కోసం రూ. వెయ్యి అర్చకులకు రూ.1500లు నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రూ.6వేల నుంచి రూ.10వేలకు వేతనం పెంచినట్లు తెలిపారు. ఈ రూ.10వేలలో రూ.6వేలు అర్చకుడికి, దేవాలయ ధూప, దీప నైవేద్యం కోసం రూ.4వేలు ఉంటుందని తెలిపారు. కాని ప్రస్తుతం నిత్యావసరాలు, జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ధూప, దీప నైవేద్య అర్చకులు దిగువ స్థాయిలో జీవిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ వ్యవస్థనే నమ్ముకుంటూ జీవిస్తున్న అర్చకుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.అంతకుముందు సంఘం ప్రతినిధులు దేవాదాయశాఖ ఏసీకి వినతిపత్రం అందజేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అన్నవద్దుల ప్రసాద్ శర్మ, డీడీఎన్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాండ్ల రవి, జిల్లా అధ్యక్షులు జంగం మహేష్, సహాయ కార్యదర్శి వాసుదేవశర్మ, కోశాధికారి పవనకుమార్, నర్సింహరావు, ఆయా జిల్లాల ప్రతినిధులు జయతీర్థచారి, లక్ష్మీకాంతాచారి, రామలింగం, చక్రవర్తిచారి, చంద్రశేఖర్, రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- 25న సంగారెడ్డి లో బహిరంగ సభ
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు బుధవారం మహబూబ్ నగర్ మండలం లో ని మాచన్ పల్లి గ్రామంలో శాఖ సమావేశాల సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల నాయకులు హన్మంతు, మండల నాయకులు హనుమంతు, ఖాదర్, శివ లీల, నగేష్, బాలయ్య, నాగన్న, పాల్గొన్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం నవతెలంగాణ

నవతెలంగాణ–గండీడ్

వాస్తవాలను వెలికి తీయడంలో నవ తెలంగాణ పత్రిక చాలా ముందుందని,ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని అవినీతి అక్రమాలు వెలుగులోకి తీయాలని కోస్గి ఎక్సైజ్ సీఐ బాలకృష్ణ అన్నారు. బుధవారం కోస్గి ఎక్సైజ్ కార్యాలయంలో నవ తెలంగాణ 2025 క్యాలెం డర్ ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ పత్రిక చేస్తున్న సేవలు అభినందనీయ మన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో పత్రిక ముందుంది అన్నారు.ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై అబ్దుల్ జబ్బార్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గోపాల్,గీత కార్మిక సంఘం నాయకులు దామోదర్ గౌడ్,నవ తెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్,రాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ– నవాబ్‌పేట..

మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన ఎరుకలి గౌతమ్ (14) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు.గౌతమ్ తన మేనత్త ఊరైన అమిస్తాపూర్ గ్రామానికి వెళ్ళి పలుకరించి వస్తానని తండ్రి రామచంద్రయ్యకు సోమవారం ఉదయం 9: 30ప్రాంతంలో చెప్పి వెళ్ళిపోయాడని తెలిపారు. రాంచంద్రయ్య అతని చెల్లెలు ఈశ్వరమ్మ ను ఫోన్ చేశాడు.అక్కడికి కూడా రాలేదని చెప్పడంతో చుట్టుపక్కల గ్రామాల్లో బంధువులతో ఆరా తీస్తే ఎక్కడ వెతికినా ఆచూకీ లభ్యం కాలేదన్నారు. బుదవారం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

కాంగ్రెస్‌లో కాకర్జాల్ తండా మాజీ సర్పంచ్ చేరిక

నవాబ్ పేట : మాజీ అధికార ప్రతినిధి దుశ్వంత్ రెడ్డి సమక్షంలో కాకర్జల తండా మాజీ సర్పంచ్ పద్మ శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షతులై పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిరటి రాంచంద్రయ్య, మార్కెట్ చైర్మన్ హర లింగం, జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు యాదవ్ రఘువీర్ శర్మ,కొండాపూర్ మాజీ ఎంపీటీసీ జ్యోతి అంబదాస్, దేపల్లి వెంకటేష్ నరేష్, వెంకటేష్, గ్రామస్థులు, సంతోస్, శంకర్నాయక్ ,ప్రవీణ్, పాల్గొన్నారు.

లక్షలలో దరఖాస్తులు...వందలలో లబ్ధిదారులు

- వెల్లువలా రేషన్ కార్డు కోసం అభ్యర్థనలు
- ఆత్మీయ భరోసా కు అర్హత లేని పేదలు
- శాఖల సమన్వయం... ప్రశాంతంగా గ్రామసభలు
- స్థానిక పోరుకోసమే సభలు అంటున్న ప్రతిపక్షాలు

నవతెలంగాణ– మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో 441 గ్రామపంచాయతీలు మూడు మునిసిపాలిటీలలోని 80 పైగా వార్డులలో ఈనెల 21 తేదీ నుండి 24 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు గ్రామాలలో 2 పట్టణాలలో 4 చొప్పున ఒక్క టీం సభలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక చోటున ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు గ్రామసభలలో పాల్గొంటున్నారు. గణతంత్ర దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు పథకాలలో లబ్ధిదారుల వివరాలు ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇంత వరకు బాగానే ఉన్నా గతంలో ఇదే ప్రభుత్వ అధికారులు నెల రోజులపాటు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు ప్రతి ఇంటి దగ్గర ఉన్నవి లేనివి వివరాలను ప్రభుత్వ వెబ్సైట్లో నమోదు చేశారు. అవే విషయాలను గ్రామ సభలో ప్రకటించాలని ముందుగా ప్రభుత్వం అనుకున్న ప్రజల నుండి వస్తున్న వినతులు డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇందులో ప్రధానంగా ప్రతిరోజు ప్రతి సభలో వందల



సంఖ్యలలో రేషన్ కార్డులు దరఖాస్తులు రావడం అధికారులను ఆశ్చర్యప రుస్తున్నాయి. వేల సంఖ్యలలో రేషన్ కార్డు లేని లబ్ధిదారులు ఉన్నారా అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు మున్సిపాలిటీలో అధికారులకు లబ్ధిదారుల ఎంపిక కష్టంగా మారింది అని ఆందోళన చెందుతున్నారు. సరైన వ్యవస్థ ఇప్పటికీ స్థానికంగా లేకపోవడం, సిబ్బంది కొరత, రాజకీయ ఒత్తిళ్లు అధికారులకు తలకు మించిన భారంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదల కోసం ఏడాదికి 12,000 చొప్పున ప్రతి కుటుంబానికి అందించే లక్ష్యంగా కిందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ముందుకు తెచ్చింది. జాతీయ ఉపాధి హామీ పథకంలో 2023..24 ఏడాదిలో కనీసం 20 రోజుల పని దినం చేసిన వారిని ఎంపిక చేయమని ఆదేశించింది. ప్రతి గ్రామంలో ఐదు నుండి పదిమంది లబ్ధిదారులు కూడా లేరని గ్రామసభలలో వివరిస్తున్న వివరాలను బట్టి తెలుస్తుంది. ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ ఆచరణలో గ్రామాలలోని

జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి వార్డు గ్రామం లో సభలతో పండుగ వాతావరణం తలపిస్తున్నాయి. రాష్ట్రంలో 3 వ సారి అధికారం చేపట్టిన ప్రభుత్వం పేదలకు లబ్ధి చేకూరే పథకాల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. వివిధ శాఖల సమన్వయం అధికారుల గురుకుల పరుగులతో 2 రోజు గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసాయి. సమగ్ర సర్వేలో వచ్చిన దరఖాస్తులకు మించి గ్రామసభలలో లక్షలలో ప్రజల నుండి వినతులు వస్తున్నాయి. పేద ప్రజల కోసం చేపట్టిన ఈ నాలుగు పథకాలు అర్హులైన పేదలకు అందుతాయి ? ,మధ్య దళారుల చేతులకు వెలుతాయా వేచి చూడాల్సిందే అంటున్న విశ్లేషకులు

పేదలను చైతన్యం చేసి ఉపాధి పథకంలో పనిచేసే విధంగా ప్రోత్సహించలేదని విమర్శలు ఉన్నాయి. ఈ పథకానికి వచ్చే ఏడాది నాటికి లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీల నుండి అధికారులకు ప్రశంసలు అందుతున్నాయి. జిల్లాలో ప్రధానమైన శాఖలను సమన్వయం చేసుకొని గ్రామ సభలకు ప్రజలను రప్పించి ప్రభుత్వం ముందుకు తెచ్చిన నాలుగు పథకాల యొక్క లక్ష్యాలను వివరించడంలో అధికారులు సఫలీకృతం అవుతున్నారు. గ్రామాలు వార్డులలో ప్రతిరోజు పండుగ వాతావరణం కనిపిస్తుంది. ప్రతిపక్ష పార్టీలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందేందుకు ఈ సభలు ఉపయోగించుకుంటుందని విమర్శలు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | జనవరి 23, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

• వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి



నవతెలంగాణ-వనపర్తి

సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) వనపర్తి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర మహాసభలకు కార్యకర్తలు అభిమానులు 25న నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. బహిరంగ సభకు ముఖ్య వక్తలుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, బృందాకరత్, బీవీ.రాఘవులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ చుక్క రాములు, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. 26వ తేదీ నుంచి మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో 700మంది ప్రతినిధులతో మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. సమావేశంలో టౌన్ కమిటీ సభ్యులు డి.కురుమయ్య, జి.బాలస్వామి, రమేష్, గంధం గట్టయ్య, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.



పానగల్ : మండల పరిధిలోని రేమొద్దుల గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు సంబంధించిన పోస్టర్లను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.వెంకటయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.నిరంజన్ బాలకిషన్, డి.శేఖర్, జి.మహేష్, వెంకటయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్.సునీత

నవతెలంగాణ-వనపర్తి



న్యాయస్థానాలలో అమలవుతున్న ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్.సునీత తెలిపారు. వనపర్తిలో బాలల న్యాయస్థానంలో (ఉచిత న్యాయ సేవల విభాగం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించి మాట్లాడారు. బాలల న్యాయస్థానంలో ప్రత్యేకంగా మైనర్ పిల్లల కోసం ఉచిత న్యాయ సేవలను అందించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. వనపర్తిలో ప్రతి బుధవారం బాలల న్యాయస్థానం కొనసాగిస్తున్నట్లు వివరించారు. బాలల న్యాయస్థానం న్యాయమూర్తిగా వై జానకి, సభ్యురాలుగా గిరిజా ప్రీతి రాజేశ్వర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పానల్ అడ్వకేట్ డేగల కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, మదిలేటి పానల్ లీగల్ వాలంటరీస్‌గా వ్యవహరిస్తారన్నారు. ఎన్ బాల నాగయ్య, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కే.ప్రవీణ్ కుమార్ అడ్వకేట్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజిని

నవతెలంగాణ-వనపర్తి



విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపైన అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనంలోనే దేశభక్తి, సమాజం పట్ల అవగాహనతో ముందడుగు వేయాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన శిక్షలు ఉంటాయన్నారు. అందరూ సమానులే అని వివరించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డేగల కృష్ణయ్య, కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభానికి ఆహ్వానం

నవతెలంగాణ-మదనపురం

మదనాపురం మండలం కొన్నూర్ గ్రామానికి చెందిన దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శరత్ రెడ్డిని ఆయన నివాసంలో కొత్తకోట మండల యాదవ సోదరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తకోట హనుమంత్ యాదవ్, యాదవులు శరత్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. కొత్తకోట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయ ప్రారంభానికి హాజరు కావాలని వారు శరత్ రెడ్డిని కోరారు. కార్యక్రమంలో కొత్తకోట యాదవులు, కొన్నూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ పొలిటికల్ జేఏసీ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షునిగా నాగరాజు యాదవ్

నవతెలంగాణ - పెబ్బేరు



బీసీ పొలిటికల్ జేఏసీ శ్రీరంగపూర్ మండల అధ్యక్షునిగా తాటిపాముల గ్రామానికి చెందిన గౌనికాడి నాగరాజు యాదవ్‌ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు బుధ వారం రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. నాపై నమ్మకముంచి మండల బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్‌కి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పెబ్బేరుకు చేరిన ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సుయాత్ర



పెబ్బేరు : ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర బుధవా రం పెబ్బేరుకి చేరింది. యాత్ర సభ్యలను స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్య నాయకులు, వివిధ పార్టీల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక చౌరస్తా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ఉద్దే శించి ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ యువకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పా టులో కీలక పాత్ర పోషించినట్లు నేడు యువత మన జాతి కొరకు సంఘాలు, రిజర్వేషన్ కోసం కష్టపడాలని డా.శివ ముదిరాజ్ బృందాన్ని ఆదర్శంగా తీసుకో వాలని యువకుల నుద్దేశించి మాట్లాడారు. బస్ యాత్రలో డా.శివ ముదిరాజ్, బ్రహ్మం ముదిరాజ్, సాయి కిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, రాయ ప్ప ముదిరాజ్, దశరథం ముదిరాజ్, మురళి ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు గోనెల బాలస్వామి, గోనెల సహదేవుడు, చిన్న కురుమూర్తి, సోప్పరి బీచుపల్లి, గోడుగు శాంతన్న, సంగనమోని శ్రీనివాసులు, చింతకాయల భీముడు, చింతకాయల కరెన్న, బాలరాజు, గొడుగు బాను, కటికల వినోద్, గోనెల గణేష్, గోనెల అరవింద్, చింతకాయల సురేష్, జజ్జల సాయి, కటికల శరణ్ ముదిరాజ్ ఉన్నారు.

అమరచింత ఆస్పత్రి అప్ గ్రేడ్

• ఆత్మకూర్ పభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్

• కొత్త భవనానికి స్థల పరిశీలన

ఆత్మకూరు : ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అమర్చింత హెల్త్ సబ్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేసి అన్ని వసతులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. బుధవారం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా వనపర్తి జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత మండలంలో పర్యటించి దేశాయి మురళీధర్ రెడ్డి స్మారకార్థం వారి కుమారుడు ప్రకాష్ రెడ్డి నిర్మించిన భవనంలో నడుస్తున్న హెల్త్ సబ్ సెంటర్‌ను కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆస్పత్రి గదులను పరిశీలించిన మంత్రి భవనాన్ని నిర్మించి ఇచ్చిన ప్రకాష్ రెడ్డిని అభినందించారు. అనంతరం టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. అనంతరం ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆత్మకూరులో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి పీజేపీ కార్యాలయం ఆవరణలో స్థల పరిశీలన చేశారు. ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు అమరచింత పట్టణానికి చెందిన రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేశ్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, రహమతుల్లా, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభలో నిరుద్యోగ భృతి జాబితాను ప్రకటించాలి

• డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్



నవతెలంగాణ-వీపనగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో నిరుద్యోగ భృతి జాబితాను ప్రకటించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి కోపుల, మహేష్ ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగ లకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది అన్నారు. 26 వరకు అన్ని పథకాల అమలు చేస్తామని గ్రామసభలు నిర్వహిస్తున్న నిరుద్యోగుల నిరుద్యోగ మృతి గురించి మాట్లాడడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికే వేలాదిమంది యువత వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకొని ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈకల ముందు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు గ్రామసభలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే యువకులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీలు అమలు

• ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి

నవతెలంగాణ-వనపర్తి

ప్రజాపాలలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలయి తీరుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో 14వ వార్డులో ప్రజా పాలన గ్రామ సభలో భాగంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పాల్గొన్నారు. 14వ వార్డు స్థానిక కౌన్సిలర్ బ్రహ్మంచారి అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీలు ఎన్నికల ముందు చెప్పినట్టు ఇప్పటికే కొన్ని గ్యారెంటీలు అమలు చేశామన్నారు. ఈ నెల 26న కొత్తగా నాలుగు పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు అమలు చేస్తామన్నారు. గ్యారెంటీల్లో ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ విభూతి నారాయణ, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు లేదు : ఎమ్మెల్యే

గత పదేళ్లుగా పాలించిన బీఆర్ఎస్ గ్రామాలకు ఒక్క రేషన్ కార్డు జారీ చేయలేదని, గ్రామాలలో ఏడాదికో 10 ఇండ్లు నిరుపేదలకు అందించిన బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరేదని, వీటిపై దృష్టి సారించకుండా సొంత లాభం చూసుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజాపాలన గ్రామసభలలో భాగంగా వనపర్తి మండలం సవాయిగూడెం, క్రిష్ణగిరి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లోని నిరుపేదలు గత ప్రభుత్వ పాలనలో పదేళ్ల దగాపడ్డారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు భరోసా భూమిలేని నిరుపేదలకు అందించే రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల అందజేతకు సంబంధించి నేడు జరుగుతున్న గ్రామసభల్లో ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు తయారు చేసిన జాబితాలో కొందరు పేర్లు ఉండొచ్చు ఉండకపోవచ్చునని, అలాంటివారు ఎలాంటి నిరాశకు గురి కాకుండా నేడు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో ప్రజా పాలన అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళుతుందని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలితాలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు శంకరనాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవికిరణ్, మాజీ ఎంపీపీ



కిచ్చారెడ్డి, అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ ఈనెల 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలపై మంజూరు జాబితాపై మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో అర్హుల జాబితాలపై వచ్చిన పేర్లను అధికారులు చదువుతున్న సందర్భంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసాలో అనర్హుల పేర్లు ఉన్నాయని, గ్రామంలో నివాసం లేని వారి పేర్లు హైదరాబాదులో ఉండే వారి పేర్లు పథకాలలో మంజూరు అయ్యాయని, అది ఎలా మంజూరు చేస్తారని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. సంక్షేమం పథకాలు ఎంతమందికి నిర్దిష్టంగా ఎన్ని మంజూరయ్యాయని వివరాలను గ్రామసభలో అధికారులను అడగగా అధికారులు స్పందిస్తూ తమ దగ్గర నిర్దిష్టంగా మంజూరైన వారి పేర్లు లేవని, సంక్షేమ పథకాలలో వచ్చిన వారి పేర్లు మాత్రమే చదవడం జరుగుతుందని, అనరువులు ఎవరైనా ఉంటే మీరు లిఖితపూర్వకంగా గ్రామసభలో ఫిర్యాదు చేయాలని స్పెషల్ అధికారి నరసింహ పేర్కొన్నారు. అదేవిధంగా గోవర్ధనగిరిలో తహసీల్దార్ వరలక్ష్మి, తుంకుంట, సంపత్రాపల్లిలో మండల వ్యవసాయ శాఖ అధికారి డా. కేశ్వర్ గౌడ్ గ్రామసభలో పాల్గొని నాలుగు సంక్షేమ పథకాల జాబితాల పేర్లను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఏఈఓ విజయ్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఏపీవో శేఖర్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ నారాయణమ్మ, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

పానగల్ : మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ అధికారులు నిర్వహించారు. మంజూరైన జాబితాలో వచ్చిన పేర్లను అధికారులు చదువుతున్నప్పుడు జాబితాలో అనరులకు మంజూరు చేశారని తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నిరసన తెలియజేశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని, ఎవరైనా పేర్లు రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి రఘురామయ్య, ఆర్ఐ తిరుపతయ్య, వ్యవసాయ అధికారులు, ఉపాధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మదనాపురం : పథకాలకు అర్హులైన వారిని ప్రభుత్వం ఎంపిక చేస్తుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడీవో ప్రసన్న కుమారి తెలిపారు. మదనపురం మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు గ్రామసభలు చేపట్టడం జరిగిందని వారు వెల్లడించారు. జాబితాలో పేర్లు రాని వాళ్ళు ఆందోళన చెందొద్దని మళ్ళీ దరఖాస్తు చేసుకొని స్థానిక అధికారులకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

• రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందించాలనేదే ప్రభుత్వం ఉద్దేశమని, కాబట్టి ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకోసం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా బుధవారం గోపాల్ పేట్ మండలంలోని తాడిపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరయ్యారు. గ్రామ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించారన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు, అభ్యంతరాలు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టి ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకుంటామన్నారు. అనర్హులు ఉంటేవారిని తొలగించడం జరుగుతుందన్నారు. గ్రామంలో సాగు యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుంచి తొలగించడం జరుగుతుందని, అలాంటివి ఏవైనా ఉంటే గ్రామసభలో తెలియజేయాలని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకాల అమలు విషయంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవో, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొవద్దు

• ఎస్పీ రావుల గిరిధర్

• మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-వనపర్తి



ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు, రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్ల కొత్తపంథాలను ప్రయోగిస్తున్నారని, మోసపూరిత వాగ్దానాలు, ప్రకట నలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్పీ రావుల గిరిధర్ ప్రజలకు సూచించారు. గొలుసుకట్టు వ్యాపారాలు మోసాలు, మల్టీ లెవెల్ వ్యాపారాలు బుధవారం ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని తెలిపారు. నిత్య సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మొద్దని పేర్కొన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుంచి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేసిన విషయమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైత న్య పరిచి ఫిర్యాదులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేశామని గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారన్నారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకుపోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసా లకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్ల మల్టీలెవెల్ మార్కెటింగ్‌పై దృష్టి సారించి గొలుసు కట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోస గించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్‌ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్‌లా నడుపుతారన్నారు. భారీ లాభాలతోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరై నా చెప్తే అది మోసమని గ్రహించాలన్నారు. లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారన్నారు. అత్యాశకు పోతే మోసపోవడం ఖాయమన్నారు. గొలుసుకట్టు మార్కెటింగ్‌లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయన్నారు. ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందేనన్నారు. ఇలాంటి నెట్వర్క్‌లో ఎవరు చేరొద్దని, ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్‌లోడ్ చేయవద్దన్నారు. మోసపూరిత ప్రకటనలపై,ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్‌బి.రత్నం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్టేషన్‌లలో సైబర్ వారియర్స్‌ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్‌ను హోల్డింగ్ చేపించడం, గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవగాహనా కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

ఇండ్ల మధ్యలోకి భారీ మొసలి

• పట్టుకున్న స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణసాగర్




నవతెలంగాణ - పెబ్బేరు

చెరువుల్లో, కాలువల్లో ఉండాల్సిన మొసలి ఇండ్ల మధ్యలోకి వచ్చిన సంఘటన పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బుధవారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి, బీచుపల్లి ఇంటి ఆవరణంలో ఉన్న సీతాఫలం చెట్లపొదల్లో ఉన్న భారీ మొసలిని చూసిన కవిత భయాందోళనకు గురై గట్టిగా కేకలు వేస్తూ సమీపానే ఉన్న ముత్త లక్ష్మణ్ నాయుడుకు సమాచారం ఇచ్చింది. వెంటనే గ్రామ సమీపాన ఉండే భారీ మొసలిని గుర్తించిన లక్ష్మణ్ నాయుడు వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలోని సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణసాగర్‌కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే తన శిష్య బృందంతో అయ్యవారిపల్లి గ్రామానికి చేరుకొని ఉన్న11 ఫీట్ల పొడవు 230 కేజీల బరువు గల భారీ మొసలిని సాగర్ శిష్య బృందం గోపాల్ యాదవ్, చందు సహకారంతో మొసలిని తాళ్లతో కట్టి బంధించారు. మూడు గంటల నుంచి మొసలి బారిన ఎవరు పడకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. చీర్ల కృష్ణ సాగర్ మాట్లాడుతూ ఎండాకాలం సమీపించినందున చెరువుల్లో, కుంటల్లో, కాలువల్లో, నీరు తగ్గడం వల్ల కాలువలకు సమీపంలో ఉన్న పంట పొలాల్లోకి, ఇళ్లల్లోకి మొసళ్ళు చొరబడుతున్నాయి. ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ కనబడితే ఫోన్ 985545526 నెంబరుకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.అనంతరం అయ్యవారిపల్లి గ్రామ సెక్రెటరీ. స్వాతి పెబ్బేరు మండలం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాణి కి గ్రామస్తుల ఆధ్వర్యంలో మొసలిని అప్పగించడం జరిగింది.

శాశ్వత ఉద్యోగులతో సమానంగా చూడాలి

• టీవీఏ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి



రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థలలో గత 15, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వారందరినీ శాశ్వత ఉద్యోగులతో సమానంగా చూడాలని, ఆర్టిజన్స్‌ని వెంటనే కన్వర్షన్ చేయడం ద్వారానే అది సాధ్యపడుతుందని టీవీఏ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీవీఏ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి సర్కిల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఉద్దేశించి సింగిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ శాశ్వత ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న ఆర్టిజన్స్‌ని వెంటనే కన్వర్షన్ చేయాలని యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము ఆర్టిజన్స్ ని రెగ్యులర్ చేస్తామని చెప్పి, రెగ్యులర్ చేయలేదన్నారు. ఆర్టిజన్స్ కి మోసం చేసిందని విమర్శించారు. ఆర్టిజన్స్ ని విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, ఉప ముఖ్యమంత్రికి ఆర్టిజెన్స్‌ను కన్వర్షన్ చేయాలని వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఈ ప్రభుత్వం ఆర్టిజెన్స్‌కి న్యాయం చేయాలని కోరారు. కాబట్టి ఆర్టిజన్స్ విద్యుత్ సంస్థలలో గత 15, 20 సంవత్సరాలు నుంచి పనిచేస్తున్నారని, వీరిని యాజమాన్యం శ్రమ దోపిడీ చేస్తుందని ఈ అన్యాయాన్ని సహించేది లేదన్నారు. కార్మికులు యూనియన్లకి అతీతంగా జేఏసీ ఆధ్వర్యంలో పోరాటలకను కొనసాగించాలని కార్మికుల్ని కోరారు. హెచ్-82 యూనియన్ వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతి రెడ్డి, చందులు నిరాహారదీక్షలను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్టిజన్స్‌కి ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిపార్ట్‌మెంట్‌ని కోరారు. నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, ధోని, బాలు, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పండగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

• ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్రలో నాయకులు


నవతెలంగాణ - వనపర్తి

పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లాకు బుధవారం చేరింది. ఈ యాత్రకు నియోజకవర్గంలోని మండలాలకు చెందిన ముదిరాజ్ నాయకులు వచ్చి, యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు.

ఈ బస్సు యాత్రలో డాక్టర్. శివ ముదిరాజ్, బ్రహ్మం ముదిరాజ్ , సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, మురళి ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, రాగి వేణు, జానంపేట శ్రీను, జెబీ.వెంకట్, శివ, రాజేష్, తెలుగు శివ, క్రిష్ణయ్య లక్ష్మయ్య, శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


నవతెలంగాణ-పెబ్బేరు



మండలంలోని రంగాపురంలో దళిత కుటుంబానికి చెందిన యస్.బిసన్న సతీమణి యస్.గోవిందమ్మ గత 4, 5 నెలల నుంచి మూత్రపిండాల సమస్యలతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటూ మంగళవారం సాయంత్రం మృతిచెందారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు మండలం బీఆర్ఎస్ నాయకులు బుధవారం బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వనం రాముల యాదవ్, మాజీ జడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, మాజీ సర్పంచ్ ఎస్.గట్టయ్య, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, చిన్నరాయుడు, కృష్ణ, దేవర్ల నాగేంద్రం ఉన్నారు.

పలు కుటుంబాలను మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-వీపనగండ్ల



చిన్నంబాయి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పందుల కృష్ణారెడ్డి వారి తండ్రి గోపాల్ రెడ్డి గత వారం రోజుల క్రితం చనిపోవడం జరిగింది తరుగం కురుమయ్య తమ్ముని భార్య చెన్నమ్మ గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో పోవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను చిన్నంబాయి మండలం మాజీ జడ్పీటీసీ కేశిరెడ్డి, వెంకటరమణమ్మ చిన్నారెడ్డితో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అండగా ఉంటామని భరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ మాజీ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు ఆనంద్ యాదవ్, కురుమయ్య, బీఆర్ఎస్ అధ్యక్షులు డేగ శేఖర్ యాదవ్, నాయకులు ఉల్పాల బిచ్చారెడ్డి, గోపాలకృష్ణ, అంజి తదితరులు ఉన్నారు.



ప్రాణాలకు తెగించి ఇసుక అక్రమాలను అడ్డుకుంటాం : నడిగడ్డ గ్రామస్తులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వందల సంవత్సరాల నుంచి దుందుభి నదిలో బోరు బావులను వేసి పంటలను సాగు చేసుకుంటున్నాం. కొందరు ఇసుక మాఫియాగా మారి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. మా ప్రాణాలను సైతం వదులుకుంటాం. కానీ ఇసుకను ఇక్కడి నుంచి తీసుకెళ్లేందుకు వీలులేదని గ్రామస్తులు వి.గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుకుమార్ రెడ్డి, వెంకటయ్య భాస్కర్ తదితరులు హెచ్చరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడి నుంచి ఇసుక తరలించడం వల్ల బోరుబావులు డ్రై అయ్యాయి. దీంతో 15వేల ఎకరాల సాగుభూమి బీళ్లుగా మారే ప్రమాదం ఏర్పడింది. ఇసుకలో వేసిన బోర్లు తేలిపోతున్నాయి. ఇసుక అక్రమదారులు దాడులకు పాల్పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సైతం కలగజేసుకొని ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతున్నాం. అధికారులు పాలకులు స్పందించకపోతే న్యాయ స్థానాలకు వెళతామని వారు హెచ్చరిస్తున్నారు.

గ్రామసభలో నిరుద్యోగ భృతి జాబితాను ప్రకటించాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-తాడూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో నిరుద్యోగ భృతి జాబితాను ప్రకటించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్ చేశారు. బుధవారం డీవైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను అందర్నీ గుర్తించి వారికి నిరుద్యోగ భృతి రూ.8వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారం పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

నవతెలంగాణ-బల్మూరు

బల్మూరు మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులు సరిగా నిర్వర్తించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామంలో చేపట్టిన సభకు గైర్హాజరావడం, ఇతర అంశాల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో బుధవారం పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌ను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

30న లక్ష డప్పులు.. వేయి గొంతుకలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కరిగల్ల దశరథం అన్నారు. ఈనెల 30న నాగర్‌కర్నూల్ గడ్డపైకి మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో 20మందికి తగ్గకుండా ప్రతి ఒక్కరూ ఈ మీటింగ్‌కు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా అన్ని గ్రామాల కమిటీలు గురువారం బిజినపల్లి మండల కేంద్రంలో సన్నాహ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా కార్యక్రమానికి హాజరై అందరం సిద్ధం కావాలని కోరారు. అందరూ విధిగా ఉదయం 10గంటల వరకు మండల కేంద్రంలో ఉండాల్సిందిగా కోరడమైనది. కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు పాలెం శివ, బైండ్ల కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డప్పు లక్ష్మణ్, మంగి విల్సన్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఉషన్న, లేట్ల ఉదయ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కరిగల రాజు, ప్రధాన కార్యదర్శి మంగనూరు శివ తదితరులు పాల్గొన్నారు.

'రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వ పథకాలలో భాగస్వామి నేను చేయాలని మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు సుంకరి గోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రజక వృత్తిదారుల పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ జె.కె.మోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు రజకులకు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక అర్హులైన వారు డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, మహిళలకు ఇవ్వనున్న రూ.2,500 రజక మహిళలకు కూడా ఇవ్వాలని, స్థానిక ఎన్నికల్లో రజకులకు రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రధాన కార్యదర్శి ఇంద్రకంటి బాలస్వామి, మండల కార్యదర్శి చెన్నారం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి గోడ గడియారం వితరణ

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన ఏకలవ్య గురుకుల పాఠశాలలో తెలుగు అధ్యాపకుడుగా విధులు నిర్వహిస్తున్న కోడం భాస్కర్ గోడ గడియారాన్ని విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సురేష్, సంతోష్, నరహరి, శివ, దేవాలయ కమిటీ బాధ్యులు ఇస్లావత్ అరుణ్, ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్‌లు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



సీఎం సహాయనిది నిరుపేదలకు మెరుగైన వైద్యం చేయించడం కోసం ఎంతో ఉపయోగపడుతుందని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన సల్వాది చంద్రయ్య కుమార్తె సల్వాది గాయత్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని మాజీ ఎంపీపీ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఎంపీపీ అందజేశారు. కుటుంబ సభ్యులు గ్రామస్థుడు డాక్టర్ చంద్రశేఖర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వి.సత్యం, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నాగమ్మ కురుమయ్య తదితరులు ఉన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి
- ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు







నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్ /వెల్దండ

గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి భవిష్యత్తులో రాణించాలని సూచించారు.వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో బుధవారం ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాలలో ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేసి మాట నిలబెట్టుకున్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. వెల్దండ నుంచి రాచూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక రాచూర్ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. వెల్దండ మండలంలో అన్ని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ఇటీవల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. జనవరి 26 తర్వాత రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో ప్రభుత్వం నిధులు జమ చేయనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలన ద్వారా ప్రజలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అలాగే మండలంలోని గానుగట తండా, బర్కత్‌పల్లి, కుప్పగండ్ల, గుండాల, చెదురుపల్లి, బైరాపూర్, నగర గడ్డ తండాలలో ఆ గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. అర్హత చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలన్నీసామని ఆ గ్రామసభలలో అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా, సంజీవ్ యాదవ్, తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఏపీవో ఈశ్వర్ జీ, ఆర్ఐ శంకర్, నాయకులు తలసాని వెంకటరెడ్డి, గున్నెల శ్రీనివాస్, పడకంటి వెంకటేష్, పర్వతరెడ్డి, కడారి శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా నివేదికలు తయారు చేసి పంపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్ అధికారులకు సూచించారు. బుధవారం మండలం పరిధిలోని దేవునితిర్మలాపూర్‌లో జరుగుతున్న గ్రామసభను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకా లపై ఏ సందేహాలు ఉన్న అధికారులను అడిగి తెలుసుకోవాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాని నిర్దిష్ట సమయం లో పక్షపాతం లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అధికారులకు సూచించారు. అలాగే మండల పరిధిలోని మరికల్, ముష్టిపల్లి తదిత గ్రామాల్లో జరిగే గ్రామసభలలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతా ప్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామసభల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, తహసిల్దార్ జే.కే. మోహన్, ఎంపీడీవో నాగేంద్రం, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బి.శ్రీనివాస్ యాదవ్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ రవీందర్, దేవుని తిరుమలపురం గ్రామం మాజీ సర్పంచ్ ఈ.సత్యం, మాజీ ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, గంట్రావ్‌పల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డి.రవికుమార్, గ్రామ ఉప సర్పంచ్ వి.శ్రీనివాస్, కవి గాయకుడు డాక్టర్ చంద్రశేఖర్, గ్రామ సెక్రటరీ, గ్రామ మాజీ వార్డ్ మెంబెర్స్, మరికల్ కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్, నరేంద్ర ఆచారి, మాజీ సర్పంచ్ రాములు, పల్లె ఈశ్వర్, గ్రామ సెక్రటరీలు, గ్రామ మాజీ వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందించాలనేదే ప్రభుత్వం ఉద్దేశమని, కాబట్టి ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాజీపేట మండల ప్రత్యేక అధికారి, డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకోసం నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా బుధవారం రెండో రోజు మండలంలోని మారేపల్లి, నేరెళ్లపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభలను మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ హాజరై పరిశీలించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ రామకృష్ణయ్య, ఎంపీడీవో లక్ష్మీదేవి, మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్, ఇతర అధికారులు, ప్రజలున్నారు.

ఉప్పునుంతల : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ జిల్లెల జగత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి చందు నాయక్, మండల వ్యవసాయ అధికారి రమేష్, మిషన్ భగీరథ ఏఈఈ సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ సుమతి, మాజీ ఎంపీటీసీ మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాడూర్ : మండలం పరిధిలోని సిర్సవాడ, పాపకల్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 సంక్షేమ పథకాలకు సంబంధించిన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.ఆంజనేయులు, గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఏఈఓ, ప్రజలు పాల్గొన్నారు.

బిజినేపల్లి : అర్హులైన ప్రజల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిదని నాయబ్ తహసీల్దార్ రవి కుమార్ అన్నారు. మండలంలోని పెద్దతాండ, గంగారం గ్రామాల్లో ప్రజా ప్రభుత్వ ప్రజా పాలన గ్రామసభను పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించి లబ్ధిదారుల జాబితా చదివి వినిపించడంతో పాటు కొత్తగా దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో తహసీల్దారు శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, ఏవో నీతిరెడ్డి, ఎంపీవో నరసింహ, ఎంఆర్ఐ బాలురాజ్, ఆర్‌బ్ల్యూఎస్ ఏఈ చిన్న మదిలేటి, పీఆర్ఏఈ జీవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలోని పలు వార్డులలో ప్రజాపాలన వార్డు సభలో పాల్గొని మాట్లాడిన మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు మంగళవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో పాల్గొని మాట్లాడారు. నాలుగు రోజులు వార్డులలో సభలు నిర్వహిస్తూనే ఉంటారని దరఖాస్తు చేసుకొని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిలర్లు షేక్ రహీమ్ పాషా, శ్రీదేవి గౌతం గౌడ్, బరిగెల రాముడుయాదవ్, రెడ్డి సత్యం, కడప ప్రకాష్, వార్డు ఆఫీసర్ కోటేశ్వరి,మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయా వార్డు అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.











కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయొద్దు..

- ఊరుకొండ పేట గ్రామ ప్రజలు
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి



నవతెలంగాణ-ఊరుకొండ

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి ప్రజాపాలన చేస్తాం.. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని మరిచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఊరుకొండ పేట గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేటలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ లబ్ధిదారులైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని అధికారులను కోరారు. అధికారులకు, గ్రామస్తులకు మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తెలంగాణలో హామీలు అమలు చేయడం చేతకాలేదు, కానీ ఢిల్లీలో పోయి అమలు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని.. ఏడాది పాలనలో ప్రజలను ఆగం చేసుడు తప్ప.. ఈ కాంగ్రెస్ చేసిందేమి లేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అందరికి పరమాన్నమన్నారు. ఇప్పుడు అందరికి పంగనామాలు పెడుతున్నారని విమర్శించారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని వాపోయారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన ప్రతిసారి వందల్లో ఖర్చవుతుందని.. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎగవేతల రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి. ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అన్నట్లు ఉందని వారు దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతు బంధు ఇవ్వాలన్నారు. దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారని..? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని మండిపడ్డారు.ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారు. ఏడాది పూర్తయింది ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా.. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని గుర్తు చేశారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నారని నిలదీశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ ఎస్టీలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.అదేవిధంగా మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొందని మాదారం గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండపేట గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం

- మాజీ ఎంపీపీ బండ పర్వతాలు
- పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

నవతెలంగాణ-తెలకపల్లి



పేద ప్రజలకు, రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెరవేర్చే విధంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక గత ప్రభుత్వ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అవి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, పార్టీ టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, మాజీ వార్డు సభ్యులు గుగ్గిళ్ళ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, నాయకులు ఖుర్షీద్, రాముడు, ఫరీద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక పత్రిక నవతెలంగాణ

- కాంగ్రెస్ నాయకుడు దూ రెడ్డి సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-కోడేరు

కార్మిక, కర్షక పత్రిక నవతెలంగాణ అని కాంగ్రెస్ నాయకుడు దూరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. నవతెలంగాణ పత్రిక ఎల్లవేళలా కార్మికుల పట్ల, కర్షకుల పుట్ల అండగా ఉంటూ ప్రతి సమస్యను వెలుగులోకి తీస్తున్న పత్రిక నవతెలంగాణ అన్నారు. ఎన్నో ఏళ్లుగా నవతెలంగాణ పత్రిక కార్మికుల, కర్షకుల సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజా గొంతుకగా నిలిచిన పత్రిక అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కె.రామ్ లక్ష్మణ్, గ్రామస్తులు ఉన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

- 54 ఏండ్లకు కలిసిన 1970-71 బ్యాచ్ పూర్వ విద్యార్థులు
- ఏడు పదుల వయస్సుల్లో ఆనందం కేరింతలు



నవతెలంగాణ-బిజినేపల్లి

వారందరికీ ఏడు పదుల వయస్సు దాటింది. ముదిమి వయస్సులో మనుమండ్లు, మనుమరాళ్ళతో కాలక్షేపం చేసుకుంటూ ఇంటి పట్టునే ఉంటున్నారు. చేతిలో కర్ర, కళ్ళకు అద్దాలు, ఒంటి నిండ రోగాలు బాధిస్తున్న చిన్ననాటి మిత్రులను కలువగానే ఏడు పదుల వయస్సులో ఆనందంతో కేరింతలు వేస్తూ చిన్న పిల్లాల మారిపోయారు. బిజినేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 54ఏండ్ల క్రితం పదో తరగతి చదివిన 1970-71 విద్యా సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక బుధవారం పూర్వ విద్యార్థి సుహాసిని నివాసంలో అత్యంత ఆనందభాష్పాలతో సాగింది. మొత్తం 18 మంది పూర్వ విద్యార్థుల్లో నలుగురు మృతి చెందడంతో వారికి నివాళ్ళు అర్పించారు. సమ్మేళనానికి వచ్చిన వారందరికి ఒకరినొకరు శాలువాలతో సత్కరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుప్పిరెడ్డి తిరుపతి రెడ్డి, సి.పురుషోత్తం, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రంగనాథం, శేషాచార్యులు, రమాదేవి, వేదవతి, సుభాషిణి తదితరులు ఉన్నారు.

మండల మాదిగ కళాకారుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-ఊరుకొండ

ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీల లక్ష్యసాధనకై మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న అంతిమ పోరాటానికి మాదిగ జాతి మొత్తం ఏకమై పోరాటానికి కదిలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన మాదిగ జాతిని ముందుకు నడిపించాలని పట్టుదలతో చేస్తున్న ఉద్యమానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.అనంతరం ఊరుకొండ మండల మాదిగ మాదిగ కళాకారుల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మాదిగ కళాకారుల మండల కమిటీ అధ్యక్షులుగా ఎర్ర సాయని పరమేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మాడుగుల మహేష్, ప్రధాన కార్యదర్శి అంకురి పరుశరాములు, ప్రధాన కార్యదర్శి అంకురి రాము, ప్రచార కార్యదర్శి నేరాలపల్లి ప్రశాంత్, కార్యదర్శులు దార జ్యోతి, గౌరవ అధ్యక్షులు సాయని మల్లేష్, కార్యవర్గ సభ్యులు కావలి మహేష్, మకర శ్రీశైలం, కొత్ర రాము, గుర్రాల శ్రీశైలం, వీరిని ఊర్కొండ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు దార రాధాకృష్ణ, ఉప అధ్యక్షులు కొమ్ము శ్రీను, జర్నల్ సెక్రెటర్ దుబ్బ రవి, గౌరవ అధ్యక్షులు మాడుగుల అరుణ్ కుమార్, జిల్లా నాయకులు గుడిగాని పల్లి రాజు, ఆధ్వర్యం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



రోడ్డును బాగు చేయించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని గుమ్మకొండ నుంచి గొరిట, చేగుంట, గొరిట తాండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గతంలో వర్షాలు పడి గుంతల మయంగా మారడంతో వాహనదారులు ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గొరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే టిప్పర్లతో మొరం వేయించి రోడ్డును చదును చేయించడంతో ఆయా గ్రామాలకు వెళ్లడానికి సులభంతరం అయింది. దీంతో గొరిట, చేగుంట, గొరిట తాండా గ్రామాల ప్రజలు వర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం ప్రజలచే ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజా నాయకుడు ఎమ్మెల్యే అని అన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం

• మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ - మక్తల్

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలో రూ.45కోట్ల వ్యయంతో నిర్మించనున్న 150పడకల నూతన ఆసుపత్రి నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 150 పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రిని అన్ని రంగులతో ఏర్పాటు చేస్తున్నామని అన్ని రకాల వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని,పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎంహెచ్ డాక్టర్ సౌభాగ్య లక్ష్మీ, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతి..



మక్తల్ కేంద్రానికి అభివృద్ధి కార్యక్రమాలు, 150 పడగల ఆసుపత్రి శంకుస్థాపన ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి సీపీఐ (ఎం) నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య సదుపాయాలు కల్పించాలని, జిల్లా కేంద్రంలో సీటీస్కాన్ , టుడీకో సదుపాయం, జిల్లా కేంద్రంలో గుండె డాక్టర్ ల నియామకం, మున్సిపల్ కేంద్రాలలో తగినన్ని అర్బన్ హెల్త్ సెంటర్లో ఏర్పాటు, ప్రతి పరిధిలో ప్రాథమిక పరీక్షలకు ల్యాబ్ సదుపాయం కల్పించాలని, మున్సిపల్ కేంద్రాల్లో ఈసీజీ, ఎక్స్, సరే సదుపాయంతో పాటు ఆర్తో డాక్టర్ ఫిజిషియన్ డాక్టర్లను నియమించాలని,గ్రామాలలో ఆశా పోస్టులను భర్తీ చేయాలి, విధుల్లో మన్నించిన ఆశాకార్యకర్తలకు ఐదు లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఆ పోస్టులను వారి వారసులకు ఇవ్వాలని, మండలానికి ఒక 108 అంబులెన్స్ ను సమకూర్చాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం)బృందం జీ వెంకట్రాంరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, పీ ఆంజనేయులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సీ ఆర్ గోవింద్ రాజ్ , సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి..



మక్తల్ పట్టణంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ వచ్చిన సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ తో పాటుగా రాష్ట్రంలోని హారులైన ప్రతి దివ్యాంగునికి రూ.15 లక్షలు హెల్త్ కార్డు ఇవ్వాలని కోరుతూ మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి మంత్రికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 8/8 ప్రకారం స్థానిక సంస్థల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం రాబోయే పంచాయతీ ఎన్నికలలో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని, ప్రతి పంచాయతీలో ఇద్దరు చొప్పున నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్ గౌడ్ కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించి మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, తిరుపతయ్య , రాఘవేందర్ , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలనుపరిష్కరించాలని మంత్రికి వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

మక్తల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో పులిమామిడి గ్రామ మాజీ సర్పంచ్ కాటం సూరయ్య గౌడ్ కలిసి పులిమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పులిమామిడి గ్రామ మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఐదు సబ్ సెంటర్లతోపాటు 14 గ్రామాలు అనుసంధానమై ఉన్నాయని ,14 గ్రామాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలతో పాటు, మహిళల ప్రసవాలు, ఇమ్మినైజేషన్ తదితర వాటికి పి.హెచ్.సి కేంద్ర బిందువుగా ఉన్నదన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు డాక్టర్ల నియామకం అదనపు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్యను పరిష్కరించడానికి పీహెచ్ సీ 24 గంటలు పనిచేయడానికి కావలసిన అన్ని వనరులను కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ వి శ్రీనివాసులు , కురుమయ్య విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గన్నైతి నర్సిములు మంత్రి ,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మాజీ ఎంపీపీ



నవతెలంగాణ - గట్టు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిసున్నట్లు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. మండలం చాగదోనలో గ్రామంలోని బుధవారం ప్రజా పాలన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గ్రామ సభలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాలుగు పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలు మీ యొక్క సమస్యలు ఏవి ఉన్న అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఈ పథకాల ఎంపికలో సరియైన డాక్యుమెంట్ సమర్పించి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రప్ప గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు , ఏఈఓ సురేష్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ- నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట శాసనసభ్యురాలు డా.పర్ణికారెడ్డి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ 2025 క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు మాట్లాడుతూ గాంధీ ఆశయాలను కొనసాగి ంచాలని అందరూ గాంధేయ మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఏఎంసీ చైర్మన్ ఆర్. శివారెడ్డి, మాధవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మారుతి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు డా.నరసింహారావు సగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ లాండగే, కోశాధికారి శ్రీనివాస్ దోత్రే, యోగా సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్, సభ్యులు టి.సుదర్శన్, వెంకటేష్ ,రఘు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

• రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ - మక్తల్

ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళున్నామని, పార్టీలు,వర్గాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలకు అర్హులకు అమలు చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిరుపేదలను కాపాడుకోవాలని తపన తమ ప్రభుత్వానిదన్నారు. బుధవారం మక్తల్ నియోజకవర్గం, మండలంలోని కాచ్‌వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభ కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సాధక బాధకాలు, అభిప్రాయాలు తెలుసుకొని వారికి ఏ రకంగా సేవ చేయాలని గ్రామ సభలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ముందే చెప్పినట్లు 200 యూనిట్లు విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, ఇప్పుడు ఇందిరమ్మ పేరిట ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులను కూడా పరువులందరికీ అందజేస్తామన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందకుండా అధికార యంత్రాంగానికి దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. అర్హులను కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి పునరుద్ఘాటించారు. ప్రజలు ఏ దరఖాస్తు ఇచ్చిన తీసుకో వాలని అధికారులకు సూచించారు. రాబోయే కాలంలో ఇల్లు లేని వారందరూ ఇల్లు కట్టుకోవాలన్నారు.వంద పడకల ఆసుపత్రిలేని మక్తల్‌లో 150 పడకల ఆసుపత్రి ఏడాది లోపు పూర్తవుతుందన్నారు. మండలానికో అంబులెన్స్ మక్తల్ నియోజకవర్గంకు ఇచ్చామన్నారు. ఎన్నికలప్పుడే పార్టీలు, వర్గాలని ఇప్పుడు ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత యువతుల కోసం మక్తల్ లో నర్సింగ్ కాలేజ్ ను మంజూరు చేశామన్నారు. నిస్వార్థంగా సేవ చేసి ప్రజల మన్ననలు పొందుతామని మంత్రి పేర్కొన్నారు.సభలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి 24 వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీ ల్లోని ప్రతి వార్డులో గ్రామ/ వార్డు సభలు నిర్వహిస్తున్నామని, ఒకరోజు ముందే ప్రకటించి సభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి 4 బృందాలను ఏర్పాటు చేసి గ్రామసభల ను పర్యవేక్షింప చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేయబోయే నాలుగు పథకాల కు వెరిఫికేషన్ చేసి వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు. గ తేడాది డిసెంబర్లోనే ఇందిరమ్మ ఇండ్ల కోసం యాప్ ద్వారా దరఖాస్తుదారుల వివరాలు సేకరించినట్లు తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ గ్రామ సభ/ ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గ్రామ సభలో పేర్కొన్న జాబితా కాకుండా అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గతంలో గ్రామ సభలు నిర్వహించలేని దుస్థితి ఉండేదని, ఇప్పుడు ఏకంగా మంత్రి ని ఆహ్వానించి, కలెక్టర్, ఎస్పీ పిలిచి గ్రామసభ నిర్వహిస్తున్నామని చెప్పారు. మీరు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు. కాచ్ వార్ గ్రామానికి గత ఏడాది పాలన లో ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల జాబితాను గణాంకాలతో ఎమ్మెల్యే సభలో వివరించారు. కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాల కంటే మక్తల్ నియోజకవర్గంలో అత్యధికంగా రూ. 3.41 కోట్ల రైతు రుణమాఫీ జరిగిందని చెప్పారు. గ్రామానికి పంచాయతీ భవనాన్ని నిర్మించి ఇస్తామన్నారు. జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందవద్దని, గ్రామంలో వందకు వంద శాతం ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందజే స్తామన్నారు. కాచ్ వార్ కి పెద్ద ఎత్తున ఇల్లు ఇస్తాం అన్నా రు. గ్రామ యువత, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల ందరికీ పథకాలను వర్తింప చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి కలెక్టర్ అనుమతితో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో మక్తల్ కు కోర్టు వస్తుందని, డిగ్రీ కాలేజ్ ఏర్పాటయిందని తెలిపారు. ప్రజలు ఓట్లు వేస్తేనే తాను ఎమ్మెల్యే అయ్యానని చెప్పారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో మక్తల్ రాతను మారుస్తానని స్పష్టం చేశారు. కాగా అంతకు ముందు రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి మక్తల్ శివారులోని 916/2,917/2 సర్వే నంబర్ భూమిలో 150 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. అంతకు ముందు మంత్రికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్ పుష్ప గుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మక్తల్ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొత్తగా మంజూరైన డయాలసిస్ సెంటర్‌ను ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించి, డయాలసిస్ వ్యాధితో చికిత్సకు వచ్చిన రోగులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, డీజీఎంఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ కుమార్, ఎస్.ఈ. సురేందర్ రెడ్డి, ఈ ఈ జైపాల్ రెడ్డి, డీ.ఈ. కృష్ణమూర్తి, ఆర్డిఓ రాంచందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మక్తల్ ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, తహసీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగి శ్వర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నారాయణపేట ఆర్టీవో శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్, ఎస్పీలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల గురించి స్కూలు కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో నుండి బయటికి వెళ్ళేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు తెలపాలని విద్యార్థులకు సూచించారు. నారాయణపేట జిల్లాలో పోయిన సంవత్సరం 250 వరకు రోడ్డు ప్రమాదాలు జరిగాయని అందులో 102 మంది చనిపోవడం జరిగిందని, ఈసారి రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడానికి అన్ని శాఖల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. బయటికి వెళ్లే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడప రాదని, ఇంట్లో కి తాగి రావద్దని చెప్పాలని కోరారు. మైనర్ డ్రైవింగ్, చిన్నపిల్లలు18 సంవత్సరాలు నిండకుండా వాహనాల నడపరాదని ఈ మూడు నిబంధనలు పాటిస్తే చాలావరకు రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు శాఖ చేపట్టే కార్యక్రమాలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ కోరారు. అదేవిధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల(బ్లాక్ స్పాట్స్)ను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయంతో నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. వ్యాపారస్తులు, ఆటో డ్రైవ ర్లు, జీపు డ్రైవర్లు, పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియం త్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటిం చాలన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏర్పాటు చేసిన వాల్‌పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీవో కార్యాలయ అధికారులు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన ర్యాలీని ఎస్పీ తో కలసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మనోహర్ థియేటర్ నుంచి పాత బస్టాండ్, సత్య నారాయణ చౌరస్తా మీదుగా తిరిగి మినీ స్టేడియానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆర్.శివ రెడ్డి, ఆర్టీవో మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య ఆర్టీసీ డిఎం లావణ్య, డీఈవో గోవిందరాజులు, మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, సిఐ శివశంకర్, ఎస్.ఐ.వెంకటేశ్వర్లు, ఆర్టీవో కార్యాలయ, పోలీసు అధికా రులు, సిబ్బంది, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10 న ఛలో ఢిల్లీ పోస్టర్ల ఆవిష్కరణ

నవ తెలంగాణ - నారాయణపేట



కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పింఛన్ రూ. 5000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10న ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఎన్‌పీఆర్‌డీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కే. కాశప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనం లో ఛలో ఢిల్లీ పోస్టర్‌ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 2011నుంచి పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం రూ.300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగినవి. కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుం దన్నారు. ధరల పెరుగుదల సూచికి పింఛన్ ను అనుసంధానం చేయాలన్నారు. కేంద్ర ప్రభు త్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పింఛన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింపచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అందని ద్రాక్షగా మారుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ వలన వికలాంగులు రిజర్వేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన కార్డు లు జారీ చేయాలి. అన్ని రకాల రైలులలో వికలా ంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందేందుకు యూడీఐడీ కార్డునే గుర్తింపుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్డీ జిల్లా ఉపాధ్యక్షులు బాల రాజ్, కథల్ జిల్లా సహా కార్యదర్శి బసవ రాజ్, జిల్లా నాయకులు దశరథ్, హనుమంతు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో బాల కార్మికుల గుర్తింపు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. జిల్లాలో ఆపరేషన్ స్మైల్ బృందం -XI తనిఖీలను ముమ్మరం చేశారు. షాప్స్, హోటల్స్, తదితర ప్రదేశాల్లో బాలకార్మికులు ఉన్నా చిన్నారులను గుర్తించడంతో పాటు డ్రాపౌట్ అయిన విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయాలని సూచించిన కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు.. జిల్లా లెబర్ అధికారి వేణుగోపాల్, ఇన్‌చార్జి ఎస్ఐ కేశవరావు ఆధ్వర్యంలో బుధవారం చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో 10 వ తరగతి డ్రాప్ అయిన 21 మంది చిన్నారులను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి మూడు రోజుల పాటు డోర్ టు డోర్ కౌన్సెలింగ్ చేయగా వారి తల్లిదం డ్రులు బడి మానేసిన 20 మంది చిన్నారులను బుధవారం పాఠశాలలో రీ-జాయినింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం ఎంతో విలువైందనీ, ఈ వయసులో పిల్లలని చదువుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తుందని, ప్రజలు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని బడిలో చేర్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



సన్నవడ్లకు రూ.500ల బోనస్..
రైతుల ఖాతాల్లో జమ చేయాలి

• తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలలో సన్న వడ్లు పండించిన రైతులకుక్వింటాల్ వరిధాన్యానికి రూ.500 లు బోనస్ ఇస్తామన్న హామీ మేరకు వడ్లు అమ్ముకున్న రైతులకు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు బోనస్ డబ్బులు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయలేదని, వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలనీ కోరుతూ కలెక్టర్. ఏటకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బకాయి పడ్డ బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన గ్రామసభలు

నవ తెలంగాణ - ఊట్కూర్



మండల పరిధిలోని మొగ్దుంపూర్ ఎర్గట్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, మల్లేపల్లి లక్ష్మీపల్లి , నిడుగుర్తి , పెద్ద పొర్ల, కొత్తపల్లి గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహి ంచారు . ఈ సందర్భంగా ఇంద్రమ్మ ఇల్లు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇంద్రమ్మ ఇండ్లు లబ్దిదారుల నివేదికను ప్రజా పాలన గ్రామ సభ ముందు ఉంచారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రైతు భరోసా పథకాల పై చదివి వినిపించారు. ఆయా కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్, తహసీల్దార్ చింత రవి , వ్యవసాయ శాఖ మండల విస్తరణ అధికారి గణేష్ రెడ్డి , ఏం ఎల్ ఎన్ రాజు , ఏపీవో సత్య ప్రకాష్, ఐకేపీ ఏపీఎం నిర్మల, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

మినీ డీసీఎం ద్విచక్ర వాహనం ఢీ..
ఒకరు మృతి

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట పట్టణ శివారులోని దామరగిద్ద రోడ్డు ఇటుకల బట్టి దగ్గర బుధవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం మినీ డీసీఎం ఎదురెదురుగా వచ్చి ఢీ కొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. నారాయణ పేట పట్టణం సుభాష్ రోడ్డు వీధికి చెందిన రాకేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో మినీ డీసీఎం ద్విచక్ర వాహనం ఢీ కొనగా రాకేష్ తలకు గాయాలై అక్కడి కక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పేట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

భౌతిక కాయానికి నివాళి

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మల్రెడ్డిపల్లి గ్రామ గ్రామపంచాయతీ వర్కర్ పిడ్డేమోళ్ల లాలప్ప అనారోగ్యంతో మరణించారు. బుధవారము ఈ విషయం తెలుసుకున్న దామరగిద్ద మండల సీఐటీయూ కార్యదర్శి జోషి లాలప్ప భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం లాలప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం లాలప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని, గ్రామపంచాయతీ కార్మికులు చనిపోతే ఎక్స్‌గ్రేషియా కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని, దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రు. 50వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన లాలప్ప కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు, ఒక నెల జీతం ఇవ్వడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి చంద్రప్ప, గ్రామపంచాయతీ వర్కర్లు బాబు మాణిక్యప్ప, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



తెలంగాణలోని ట్రాన్స్ కో జెన్ కో డిస్కంల్లో పనిచేస్తున్న ఆర్టిజాన్ కార్మికులను వారి విద్యార్హతలను బట్టి వెంటనే కన్వర్షన్ చేయాలనీ సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ.వెంకటస్వామి , వీవీ నరసింహ డిమాండ్ చేశారు . మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని వారు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలచేస్తున్న రైతులకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి వంటి పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ సేవలు అందిస్తున్న ఆర్టిజన్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు . ప్రజలకు నాణ్యమైన సేవలను అందించే క్రమంలో ప్రాణాలను సైతం త్యాగం చేసే ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఉద్యోగుల సంఖ్య తగ్గి అదనపు పని భారాల వల్ల ఆర్టిజన్ కార్మికులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజన్ కి ఇంక్రిమెంటు గ్రేడ్ ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అర్టిజన్ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే రేట్ల పెంపు : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక సంఘాల ప్రణాళిక బద్ధ పోరాట పటిమ ఫలితమే సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల పెరుగుదలకు కారణం అని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వెంకటస్వామి , వీ.వీ నరసింహ అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సివిల్ సప్లై హమాలీ కార్మికుల విజయోత్సవ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ పౌర సరఫరా సంస్థ లో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు ప్రభుత్వంతో పోరాడి కూలీ రేట్లు పెంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,రేట్ల పెంపు జీవోను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించినందువల్ల విధిలేని పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సివిల్‌సప్లై హమాలీ కార్మికులు సమ్మెకు దిగారని అన్నారు. వారం రోజుల పోరాట ఫలితంగా జీవో విడుదల చేసిందని అన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం సమ్మె విచ్ఛిన్నానికి ఎన్ని కుట్రలు, బెదిరింపులకు పాల్పడిన కార్మిక వర్గం ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగారని అన్నారు. అంతిమంగా కార్మిక ఉద్యమానికి ప్రభుత్వం దిగొచ్చి జీవో విడుదల చేశారన్నారు. గోదాంలను ప్రైవేటు ప్రదేశాలలో కాకుండా హమాలీ కార్మికుల ఉపాధి పెంచే విధంగా ప్రభుత్వం గోదాంలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఇదే స్ఫూర్తితో గోదాం లకు సొంత భవనాలను నిర్మించాలని, కార్మిక వర్గ ప్రజా తంత్ర హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసే పోరాటాలలో భాగస్వాములు కా వాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, జిల్లా సహాయ కార్యదర్శిశివకృష్ణ , జిల్లాలోని నాలుగు స్టాక్ పాయింట్ల నుంచి నాగ రాజురెడ్డి,పాగిభూపాల్, భీమన్ననరేష్, చిన్నపరశురాం, తిరుమలి పాల్గొన్నారు.

లక్ష డప్పులు..వెయ్యి గొంతుల

కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మాచర్ల, బలిగెర గ్రామాలలో బుధవారం లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని స్టేట్ కోఆర్డినేటర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి డప్పు స్వామి కళాబృందం ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పై ఆట పాట మాటలతో ఎస్సీ మాదిగ ఉప కులాల ప్రజలకు అవగాహన కల్పించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 29న వస్తున్నారని, డప్పు కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ ఉపకులాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం డప్పు స్వామి కళాబృందం కళాకారులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ, ఎంజి.నర్సింహులు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు,బలిగేర మాజీ సర్పంచ్ సామేలు,సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల లక్ష్మణ్,బలిగేర,మాచర్ల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన దుండగులను శిక్షించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డీ రమేష్



నవతెలంగాణ - అలంపూర్

ప్రధానోపాధ్యాయుని పై దాడి చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డీ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం క్యాతూర్ కాంప్లెక్స్ లో భోజన విరామ సమయంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ప్రధానో పాధ్యా యుడు రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం ఆర్ మాధవి, టీఎస్ యూ టీఎఫ్ నాయకులు వీ. మద్దిలేటి, జీ. నాగ రాజు, వెంకట్ రా ముడు, ఆర్ లోక అర్జున్, నాగరాజు, హెచ్ కృష్ణ, పెద్దయ్య నాయుడు, కే మునిస్వామి,పద్మనాభ శాస్త్రి, రాజశేఖర్, ధనుం జయ, శివశంక రాచారి, మహిళా ఉపాధ్యాయులు సరోజ ,శంకరమ్మ, బాలమ్మలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ..

విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహి ంచిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా పెం డింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజ్ రీయిం బర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయ కులు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 7,600ల కోట్లపైచిలుకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలనీ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) డిమాండ్ చేసింది. నిధులు విడుదల చేయకపోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికేట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదని, ఉన్నత చదువులకు ,ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందనీ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం తో విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందలేదని, దీంతో విద్యార్థుల నుంచి ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యం విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. .కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నరేష్, నాగరాజు, వంశి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

నవతెలంగాణ - గట్టు



సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. గోవిందమ్మకు రూ. 60వేలు, బేబీ. మేఘనకు రూ. 58వేలు, బజారుకు రూ. 40వేలు, అదెమ్మకు రూ. 40వేలు, గణేష్ గౌడ్‌కు రూ. 35వేలు, సరోజకు రూ.30వేలు, జగదీశ్వర్‌కు రూ.28వేలు, నర్సిం హులుకు రూ. 26వేలు,పావనికి రూ.20వేలు, తాహిర్‌కు రూ.16వేలు, రూ.14వేలు, స్వామికి రూ.5వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు, సిద్ధి రామప్ప, ఆలీ, శేఖర్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, తిమ్మారెడ్డి , శేఖర్ రెడ్డి , పవన్ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- కలెక్టర్ బీ.ఎం సంతోష్ , ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రామ,వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల్ మున్సిపాలిటీ లోని వార్డు 27లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 84 గ్రామ సభలు నిర్వహి ంచబడ్డాయని, ప్రస్తుతం వార్డు సభలు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. 27, 36, 24 వార్డులను కలిపి ఒకటిగా వార్డు సభ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి, పథకాల లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12,000 ల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో విడత రూ.6 వేల చొప్పున రెండు విడుతలకు రూ. 12 వేలు అందించడం జరుగు తుందన్నారు. 2018 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం,కుటుంబసభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధా రణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలి పారు. ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ?5 లక్షల రూపాయలను మంజూరు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను వార్డు/గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగు తుందని అన్నారు. సంక్షేమ పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇప్పటివరకు దర ఖాస్తు చేయని వారితో పాటు,లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు కూడా తమ అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. వార్డు సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఎప్పుడైనా మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని అన్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామ, వార్డు సభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. లబ్ధిదా రుల పేర్లు లిస్టులో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని,సంబంధిత సమస్యలను పరిష్కరి ంచడానికి అధికారులుఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ లో డిప్పు ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఫిబ్రవరి నెలలో వారికి కూడా ప్రభుత్వం ఇండ్లను కేటా యించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల్ మున్సిపల్ కమిషనర్ దశరథ్,వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి : ఎస్పీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ద్విచక్ర వాహనదారులు స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ విధిగా ధరించాలని, ట్రాఫిక్ , రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని ఎస్పీ టీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జాతీయ రోడ్ భద్రతా ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఆర్టీఏ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణ వేణి చౌక్ వద్ద విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలికీ ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిత్య జీవితంలో తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి అనంతరం విద్యార్థుల ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కృష్ణ వేణి చౌక్‌లో ప్రారంభమైన ర్యాలీ న్యూ బస్టాండ్, సుంకులమ్మ మెట్టు, ఓల్డ్ బస్ స్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రతపై కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలియజేయాలని , హెల్మెట్ లేకుండా బైక్ పై కుటుంబ సభ్యులు బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరిమితికి మించి ఎక్కువ సంఖ్యలో ఆటోలలో వెళ్లరాదని, అతివేగం, అజాగ్రత్త తో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంగించిన వారికి పడే జరిమానాలు వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకే అనే విషయాలను వాహనదారులు గ్రహించాలని అన్నారు.విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఈ విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేయాలని సూచించారు. ఈ నెల అంత జిల్లా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అవగాహన ర్యాలీ లో హెల్మెట్ ధరించాలని పబ్లిక్ వాహనాలకు రోడ్డు సేఫ్టీ స్టిక్కర్స్ ను ఎస్పీ స్వయంగా అంటించారు. ఈ ర్యాలీలో డీఎస్పీ వై.మోగిలయ్య, గద్వాల్ సీఐ టి.శ్రీను, ఆర్టీఓ కృష్ణ రెడ్డి,ఎంవీఐ రాములు, ఏఓ రమేష్ కుమార్, గద్వాల్ టౌన్, రూరల్ ఎస్ఐలు కళ్యాణ్ కుమార్, శ్రీకాంత్, ట్రాపిక్ ఎస్ఐ బాల చందర్, ట్రాపిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలేజీ రోజులు జీవితాన్ని మలుపు తిప్పుతాయి

- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



కాలేజీ రోజులు విద్యార్థినుల జీవితాలను మలుపు తిప్పుతాయని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగత కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి హాజరై మాట్లాడారు. నాకు ఈ రోజు చాలా ఆనందంగా ఉందని, తనకు కాలేజీ రోజులు గుర్తుకొస్తున్నాయి. కాలేజ్ మొదటి రోజుల్లో చాలా బెరుకుగా ఉండేదాన్ని తర్వాత మారువలేని ఆనందాలను అందించాయని అన్నారు. కాలేజి రోజులు చాలా విలువైన రోజులు మన జీవితాన్ని మలుపు తిప్పే రోజులు అన్నారు. మనం కాలేజీ రోజులను ఎంత గొప్పగా వాడుకుంటే మన జీవన ప్రయాణం అంత గొప్పగా సాగు తుందని, కాలేజీ సమయాలను వృథా కాకుండా చాలా జాగ్రత్తగా ఉపయోగించుకొని ఉన్నతంగా జీవి తాన్ని మలుచుకోవాలని మన అధ్యాపకులు, మన సీనియర్ ల నుంచి చాలా నేర్చుకొనే రోజులు వాళ్ళు వల్ల అనుభవాలతో మనకు మంచి చేసే ఆలోచనతో ఉంటారని, వాళ్ళు చేప్పేవి మనం మన జీవితానికి ఆణువహించుకొని ముందుకు సాగాలన్నారు. తాత్కాలిక ఆనందాలకోసం సమయం వృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ములమ్మ , ఆలయ కమిటీ డైరెక్టర్లు రాధారెడ్డి, మధుమతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా ఇంప్లాయ్మెంట్ అధికారిని ప్రియాంక అన్నారు. బుధవారం కేటీదొడ్డి మండలం, ఇర్కిచెడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠ శాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో చదువుకుంటున్న 9,10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు, ప్రత్యేక కార్యాచరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాటాడుతూ 10వ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను మనసుపెట్టి ఎప్పటికప్పుడు నేర్చుకుంటే ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా విద్యను అభ్యసించవచ్చన్నారు. వచ్చే మూడు నెలలు విద్యార్థులకు చాలా విలువైనవని, పాఠశాలలో నిర్వహించే టెస్టులలో ప్రతిభ చాటితే వార్షిక పరీక్షలలో సులువుగా విజయం సాధించ వచ్చని అన్నారు. విద్యతో పాటు, విద్యార్థులు మంచి లక్షణాలను అలవర్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పదవ తరగతి తర్వాత తమ భవిష్యత్తు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు పాఠశాలలో పారిశుద్ధ్యన్ని, పరిసరాలను, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీఓ నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు ఎలిషా, కౌన్సిలర్ సురేష్, చైల్డ్ హెల్ప్ లైన్ జయన్న, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

నవతెలంగాణ - మల్దకల్



హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని బిజ్వారం గ్రామం మండలం జిల్లా ఉన్నత పాఠశాలలో బుధ వారం జీ హెచ్ ఎం జీ. మహేష్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు మెటిరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలో చదువుకునే పదో తరగతి విద్యార్థులకు తమ ట్రస్ట్ తరపున ఉచితంగా మెటీరియల్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇకముందు కూడా పేద విద్యార్థులకు మాట్రస్ట్ తరపున ఇదే విధమైన సహాయ సహకారం అందిస్తా మన్నారు. అధ్యక్షత వహించిన మహేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థల కోసం నాణ్యమైన మెటీరియల్‌ను ఎంతో ఖర్చుతో తాయారు చేసి ప్రతి గ్రామానికి తిరిగి ప్రతి విద్యార్థికి అందజేయడం చాల అభినందించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల రత్నసింహా రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, వెంకటేష్, కమ్మరి విష్ణు గోవిందు రాగిమాన్ తిమ్మారెడ్డి, జీహెచ్ఎం జీ.మహేష్ కుమార్ , సురేష్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పట్ల అపోహాలొద్దు

- అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని తాటికుంట గ్రామంలో గ్రామసభ నిర్వహి ంచారు. నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అందించి అర్హులను గుర్తిం చేందుకు గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో స్కూల్‌గ్రౌండ్‌లోజరిగిన గ్రామ సభలో గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్దిదారులను గుర్తించేందుకు ఈగ్రామసభలను ఏర్పాటు చేసి నట్లు పేర్కొ న్నారు. ప్రజా పాలన దరఖాస్తులు గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమా చారం ఆధా రంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఎవరైనా కొత్తగా దరఖా స్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగు తుందని, అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తారని అన్నారు. సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపో హలు పడొద్దని అన్నారు. అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎండీ జుబేర్ మహీద్దీన్, స్పెషల్ ఆఫీసర్ టి రాజాశేఖర్, పంచాయతీ సెక్రెటరీ సువన్న, ఎంఈఓ ఖాజా భాష, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభను అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - గట్టు



మండలంలోని పెంచలపాడు గ్రామసభలో ఆరు గ్యారెంటీ ల కోసం నిలదీసిన బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బసవ రాజు సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను రైతులను, యువకులను మోసం చేశారని అన్నారు. సంవత్సరమైనా కూడా రైతులకు రైతు భరోసా అందించలేదని, రుణమాఫీ 50శాతం కూడా దాటలేదని, కల్యాణ లక్ష్మి, తులం బంగారం ఎక్కడ లేదని, రైతులకు సబ్సిడీలు లేవని, ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడికిపోయాయని, ఇవన్నీ అమలయ్యేవరకు గ్రామసభ జరగనివ్వమని గ్రామసభను అడ్డుకుని ఎండీఓకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బసవరాజు, బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లెందొడ్డి గ్రామసభ రద్దు

నవతెలంగాణ మల్దకల్

ప్రభుత్వ అధికారుల ఆదేశాను ప్రకారం బుధవారం జరగాల్సిన గ్రామ సభ ప్రజల అంగీకారంతో రద్దయ్యింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పతకం ప్రకారం భూమిలేని ప్రతి రైతుకు రూ. 12,000 /- అందజేయడం ప్రభుత్వ హామీ... కానీ ఇందుకు విరుద్ధంగా కొందరి గ్రామ అధికారుల చెప్పుచేతల్లో భూమి కలిగినవారి వివరాలు ఇచ్చి అసలైన లబ్ధిదారులకు మేలు కలగకుండా చేశారని, ఇందిరమ్మ ఇండ్ల పతకంలో భాగంగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం అని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పేర్లు ఎంపిక చేసి నిజమైన ఇల్లులేని వారికీ కాకుండా ఆర్ సీసీ స్లాబ్ ఇల్లు ఉన్న వారిని గుర్తించారరన్నారు. పింఛన్ విషయంలో కూడా అనర్హులను ఎంపిక చేశారని,గతంలో ఇంకా ఎన్నో ప్రభుత్వ పతకాల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ అధికారుల చేతివాటం ప్రదర్శించి అనుకూలంగా ఉన్న వ్యక్తులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకుగాను గ్రామ ప్రజల తీర్మానంతో మళ్లీ రిసర్వే చేసి నిజమైన వారికి సంక్షేమ పతకాలు అందేలా చూడాలని నేటి ఈ గ్రామసభ ను రద్దు చేశారు. తిరిగి మళ్ళీ ఇలాగే కొనసాగితే గ్రామ ప్రజలందరం కలిసి కలెక్టర్‌కు తీర్మానం ఇవ్వడం జరుగుతుందని గ్రామ ప్రజలు అధికారులకు హెచ్చరించారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

- మనోరమ వెంకటేష్

అలంపూర్ :



అర్హులందరికీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధ వారం అలంపూర్ పట్టణంలోని 5వ, 6వ, 7వ, 10వ వార్డులల్లో ప్రజా పాలన సభలను నిర్వహించారు. ఈ సభలను కౌన్సిలర్లతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చెపడుతున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ భరోసా, రైతుభరోసా, రేషన్ కార్డులను అర్హత గల ప్రతి లబ్దిదారునికి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పథకాల జాబితాలో పేర్లులేని వారు అధికారులకు ధరఖాస్తులను ఇవ్వాలని తెలిపారు.